


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 269. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ ఆదివారం.13.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## తీపి కబురు చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: దివ్యాంగులు ఆర్థిక స్వావలంబన పొంది ఇతరుల మాదిరి సాధారణ జీవనం గడపడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ద్వారా దివ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం ప్రవేశపెట్టింది. ఈ పథకం కింద బ్యాంకు లింకేజీ లేకుండా నేరుగా 100% సబ్సిడీతో రూ. 50,000/-లను బ్యాంకు లింకేజీలో 80%, 70% , 60% సబ్సిడీతో రూపాయలు 1,00,000/-, 2,00,000/- , 3,00,000/-ల వరకు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు కరీంనగర్ జిల్లాకు 21 యూనిట్లు మంజూరు చేస్తారు. తేదీ 14-07-2025 నుండి 31-07-2025 వరకు అప్లై చేసుకోవడానికి ఛాన్స్ ఉంటుంది. కావున అర్హులైన దివ్యాంగులు https://tgobmms.cgg.gov.in/ ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకొనగలరని కోరడమైనది.

ఎవరు అర్హులు

కనీసం దివ్యాంగత్వం 40% శాతం పైన ఉండాలి. 21 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి. ఆదాయ పరిమితి: రూ.1.5 లక్షల లోపు గ్రామీణ ప్రాంతాలలో, పట్టణ ప్రాంతాలలో రూ. 2.00 లక్షల లోపు ఉన్నవారు అర్హులు. అభ్యర్థులు గత 5 సంవత్సరాలలో మహిళలు, పిల్లలు, వికలాంగులు , వయోవృద్ధుల శాఖ, కరీంనగర్ లేదా మరే ఇతర శాఖ లేదా ఏదైనా ప్రభుత్వ సంస్థ నుండి సబ్సిడీ పొంది ఉండకూడదు. తదుపరి జిల్లా స్థాయి సెలెక్షన్ కమిటీ ద్వారా ఎంపిక చేస్తారని యం. సరస్వతి జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.




## పెండింగ్‌లో ఉన్న ప్రమోషన్లుపూర్తి చేశారు

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: వ్యవసాయ శాఖలో పదేండ్లుగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల ప్రమోషన్లను త్వరితగతిన పూర్తి చేసినందుకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు అగ్రి డాక్టర్స్ అసోసియేషన్ ధన్యవాదాలు తెలిపింది. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లోని సచివాలయంలో మంత్రికి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జె. తిరుపతి నాయక్ మాట్లాడుతూ ప్రమోషన్ల విషయంలో కోర్టు కేసులు, సీనియారిటీ సమస్యలు ఉన్నప్పటికీ రెండు ఉద్యోగ సంఘాలను మంత్రి సమన్వయం చేశారని కొనియాడారు. ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ప్రమోషన్ల ప్రక్రియను చాలా చాకచక్యంగా పూర్తి చేశారని తెలిపారు. వ్యవసాయశాఖ సెక్రెటరీ రఘునందన్ రావు ఆదేశాలను పాటిస్తూ, కింది స్థాయి ఉద్యోగులను సమన్వయ పరుస్తూ ఈ ప్రమోషన్లకు సహకరించిన వ్యవసాయ శాఖ డైరెక్టర్ డాక్టర్ గోపికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు. గడచిన రెండు నెలల కాలంలో అన్ని స్థాయిల్లో మొత్తం 88 ప్రమోషన్లు ఇచ్చారని పేర్కొన్నారు. వాటిలో అడిషనల్ డైరెక్టర్ 1, జాయింట్ డైరెక్టర్స్ 18, డిప్యూటీ డైరెక్టర్స్ 42, అసిస్టెంట్ డైరెక్టర్స్ 27 మంది ఉన్నారని తెలిపారు. వీరికి చివరగా 2016, 2018లో ప్రమోషన్లు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ ప్రమోషన్ల ద్వారా ఉద్యోగుల్లో ఉన్న నిరాశ తొలగి, మానసిక ఉత్సాహాన్నిస్తుందన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలను మరింత చురుకుగా అమలు చేస్తారని తెలిపారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న అధికారులకు వాహన సౌకర్యం, ప్రతి వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఒక అటెండర్, ఇతర సౌకర్యాలను కల్పించేందుకు దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపకులు కే.రాములు, అధ్యక్షులు సల్మాన్ నాయక్, కోశాధికారి మధుమోహన్, నాయకులు నిశాంత్, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



## కాళేశ్వరంపై తప్పుడు ప్రచారం

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కాళేశ్వరం మీద ఏర్పాటైన పీసీ ఘోష్ కమిషన్‌ను కాంగ్రెస్ సర్కార్ తప్పుదోవ పట్టిస్తున్నదని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. శుక్రవారం ఆ కమిషన్‌కు ఆయన అదనపు సమాచారం అందించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కమిషన్ గురువారం సమయమిచ్చిందనీ, కానీ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వైద్య పరీక్షలు ఉన్న నేపథ్యంలో రాలేకపోతున్నట్టు కమిషన్‌ను అనుమతి కోరగా అంగీకరించిందని చెప్పారు. వారిచ్చిన సమయం ప్రకారం, శుక్రవారం కమిషన్‌ను కలిసి మా వద్ద ఉన్న అదనపు సమాచారాన్ని అందించామన్నారు. మీడియాలో వస్తున్న తప్పుడు వార్తలను దష్టిలో పెట్టుకొని మా వద్ద ఉన్నంత మేరకు కమిషన్‌కు స్పష్టమైన సమాచారం ఇచ్చామని తెలిపారు." మేం ఇప్పుడు ప్రభుత్వంలో లేము. డాక్యుమెంట్స్ అన్ని ప్రభుత్వం వద్ద ఉంటాయి. సమాచారం కోసం చీఫ్ సెక్రెటరీ, జీఏడీ సెక్రెటరీ, ఇరిగేషన్ సెక్రెట్రరీకి లేఖ రాశా. ఆ రోజుల్లో తీసుకున్న క్యాబినెట్ నిర్ణయాలు, క్యాబినెట్ నోట్ వంటి సమాచారం కావాలని లేఖల రూపంలో అడిగా. కాని వారి నుంచి స్పందన రావడం లేదు. మా వద్ద అందుబాటులో ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి నివేదిక రూపంలో ఇచ్చాం. మా సమాచారం ఆధారంగా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి ఆరు సార్లు క్యాబినెట్ నిర్ణయాలు జరిగాయి. ఆ ఆరుసార్లు క్యాబినెట్ ఆమోదం పొందిన డాక్యుమెంట్లు కమిషన్‌కు అందించాం. మూడు సార్లు శాసనసభ ఆమోదం కూడా పొందింది. ఎప్పుడెప్పుడు జరిగాయి, జరిగిన చర్చ, ఇతర అంశాలనూ కమిషన్‌కు అందించాం.లెజిస్లేచర్ అప్రూవల్ క్యాబినెట్ కంటే కూడా ఉత్తమమైనటు వంటిది" అని హరీశ్‌రావు వివరించారు. "కమిషన్ ఆన్ గోయింగ్ కనుక ఆ వివరాలు బయట పెట్టలేను. సందర్భం వచ్చినప్పుడు పూర్తిగా ఆ వివరాలు బయట పెడతాం. ఇంతకు మించిన వివరాలు ఉన్నాయి. కానీ ప్రభుత్వం మేం అడిగినా ఇవ్వడం లేదు. కమిషన్‌కు అందించిన సమాచారం మాకు ఇవ్వాలని అడిగితే ప్రభుత్వం ఇవ్వడం లేదు. పారదర్శకంగా ఉండాలనుకుంటే మాకు ఆ వివరాలు ఎందుకు ఇవ్వడం లేదు" అని హరీశ్‌రావు ప్రశ్నించారు. అంతేకాక ప్రజాభవన్‌లో జరిగింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదనీ, కాంగ్రెస్ తెలంగాణకు 50 ఏండ్లుగా చేసిన మోసాలకు కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని విమర్శించారు.



## అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలి: టీపీసీసీ చీఫ్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: బీసీ రిజర్వేషన్ల పెంపు ప్రక్రియను తాము చేపట్టిన సమయంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత జైలులో ఉన్నారని, ఆమె ఎప్పుడు పోరాటం చేశారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు క్రెడిట్‌ను కవిత తీసుకోవడంపై టీపీసీసీ చీఫ్ స్పందించారు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ బీసీలకు రిజర్వేషన్ల పెంపు అంశంపై ఎప్పుడూ దృష్టి పెట్టలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం సాధించిన రిజర్వేషన్ల పెంపును కవిత తన విజయంగా చెప్పుకోవడం హాస్యాస్పదమని అన్నారు. బీసీ రిజర్వేషన్ల అంశంపై ఆమె చెబుతున్న మాటలు విని తెలంగాణ సమాజం నవ్వుకుంటోందని ఎద్దేవా చేశారు. తీహార్ జైల్లో ఉన్న కవిత బీసీ రిజర్వేషన్ల పెంపు కోసం ఎప్పుడు పోరాటం చేశారని నిలదీశారు. అసలు కవిత ఇప్పుడు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. కుల సర్వే, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలని అన్నారు. ఇలాంటి నిర్ణయాలని అభినందించేందుకు కూడా కేసీఆర్‌కు మనసు రావడం లేదని విమర్శించారు. గతంలో ఎన్నో బిల్లుల విషయంలో బీఆర్ఎస్ కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీకి మద్దతు పలికిందని తెలిపారు. కానీ బీసీలకు మేలు జరిగే ఈ నిర్ణయంపై మాత్రం నోరు మెదపడం లేదని విమర్శించారు. కడుపునిండా విషం పెట్టుకొని కౌగిలించుకొన్నట్లుగా విపక్షాల ధోరణి ఉందని అన్నారు.

## పేద బిడ్డల గుడులు..సర్కారు బడులు



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో భారీ సంఖ్యలో విద్యార్థులు ప్రవేశాలు పొందుతుండడంపై ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన శుక్రవారం స్పందించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు, అధికారులు, విద్యార్థుల తల్లిదండ్రులను అభినందించారు. 'పదేండ్ల చీకట్లను పారదోలి ప్రభుత్వ పాఠశాలల్లో అక్షర జ్యోతులు వెలుగుతున్నాయి. పేద బిడ్డల చదువుల గుడులు అక్షర మంత్రోశ్చారణలతో పవిత్రతను సంతరించుకుంటున్నాయి. సర్కారు బడికి గత పాలకులు వేసిన తాళాలు బద్ధలవుతున్నాయి. పాఠశాలల్లో కనిపిస్తున్న ఈ గుణాత్మక మార్పు తెలంగాణ భవిష్యత్తు గమనానికి సంకేతం. ప్రజా ప్రభుత్వ సంకల్పానికి ఇది నిదర్శనం. ఈ అక్షర యజ్ఞంలో చేతులు కలిపిన ప్రతి ఒక్కరికి అభినందనలు'అని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుత విద్యాసంవత్సరం (2025-26)లో ఇప్పటి వరకు కొత్తగా 3,68,054 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. ఇందులో 572 ప్రీప్రైమరీ పాఠశాలల్లో 6,146 మంది పిల్లలు చేరారు. ఒకటో తరగతిలో 1,38,135 మంది విద్యార్థులు ప్రవేశం పొందారు. రెండు నుంచి పదో తరగతి వరకు 2,29,919 మంది చొప్పున విద్యార్థులు చేరిన విషయం తెలిసిందే. ప్రయివేటు పాఠశాలల నుంచి సర్కారు బడుల్లో 79,048 మంది, ప్రభుత్వ స్కూళ్ల నుంచి సర్కారు పాఠశాలల్లో 1,50,819 మంది చేరడం గమనార్హం.

## బండి సంజయ్ వ్యాఖ్యలను ఖండించిన టీటీడీ మాజీ చైర్మన్



హైదారాబాద్: అమృత్ తెలంగాణ: తిరుమలలో హిందుయేతరులు ఉన్నారని, వారిని తొలగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రమైన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. ఆయన వ్యాఖ్యలపై టీటీడీ మాజీ చైర్మన్, వైసీపీ నేత భూమన కరుణాకర్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఓ వీడియోను విడుదల చేశారు. అందులో.. టీటీడీలో అన్య మతస్థులు ఉన్నారని స్వయంగా కేంద్ర మంత్రి మాట్లాడడాన్ని తాను ఖండిస్తున్నట్లు తెలిపాడు. మీడియాతో మాట్లాడిన బండి సంజయ్.. పక్కనే టీటీడీ పాలకమండలి సభ్యుడిని పెట్టుకుని అలా మాట్లాడటం సరికాదని వెల్లడించాడు. అలాగే కేంద్ర మంత్రి అయిన బండి సంజయ్ చర్య తిరుమల వెంకటేశ్వర స్వామి వారి ఆలయంపై దాడిగా భావిస్తున్నట్లు భూమన కరుణాకర్ రెడ్డి ఆ వీడియోలో చెప్పుకొచ్చాడు. నిన్న కేంద్ర మంత్రి బండి సంజయ్ తన పుట్టినరోజు సందర్భంగా కుటుంబంతో

కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దర్శనం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో వెయ్యి మందికి పైగా అన్యమతస్తులు ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. టీటీడీ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వారిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.



## లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ పంచాయతీరాజ్ అధికారి




లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీరాజ్ అధికారి

పెద్దపల్లి జిల్లా జూలై 12 అమృత్ తెలంగాణ పెద్దపెల్లి పంచాయితీ రాజ్ ఎ.ఈ జగదీష్ బాబు రూ.90వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలం గంగారం వద్ద పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ బాబు 90వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా కరీంనగర్ ఏసీబీ డిఎస్పి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు.. కాల్వ శ్రీరాంపూర్ పంచాయతీరాజ్ ఏఈ జగదీష్ ఓదెల మండలం బాయమ్మపల్లి గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ రాజు నుండి సీసీ రోడ్డు బిల్లు మంజూరు కోసం 90వేల రూపాయలు డిమాండ్ చేసి తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు పట్టుకున్నారు.

## బిసి సమాజం పాలాభిషేకం



అమృత్ తెలంగాణ మల్లాపూర్ జూలై12 రాష్ట్ర ప్రభుత్వం బిసిలకు 42 శాతం రిజర్వేషన్ కేటాయించడాన్ని హర్షిస్తూ మండల కేంద్రం లోని భారతమాత కూడలి వద్ద కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్ జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ బిసి సెల్ మండల అధ్యక్షుడు వర్ద సురేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అధిక జనాభా కలిగిన బిసిల పట్ల గత ప్రభుత్వాలు చిన్న చూపు చూసాయని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం బిసిలకు 42శాతం రిజర్వేషన్ కేటాయించి ఆత్మగౌరవాన్ని పెంచిందని, సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఋజువైందన్నారు. పంచాయతీ రాజ్ చట్టాన్ని సవరించి త్వరలోనే ఆర్డినెన్స్ తెస్తారని ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మెన్ అంతడపుల పుష్పలత, నూతిపెల్లి రాజం, గోల్కొండ ప్రవీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎల్లమ్మతల్లి పట్నాల జోగు తిరిగే కార్యక్రమం..



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ బట్టి సవర్గాం గౌడ గీత కర్మిక సంఘం, దుబ్బగూడ గ్రామస్తుల ఆధ్వర్యంలో శ్రీ రేణుకా ఎల్లమ్మ పట్నాలు కార్యక్రమాన్ని గత మూడు రోజులుగా ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో జోగు తిరగడం కార్యక్రమాన్ని కన్నుల పండగ నిర్వహించారు. రేణుక ఎల్లమ్మ విగ్రహానికి సాంప్రదాయ పూజలు నిర్వహించి ఎల్లమ్మ ఒగ్గు కళాకారులు నృత్యాలు చేస్తూ ఎల్లమ్మ కథను వినిపించారు. పూజాది కార్యక్రమాల్లో శ్రీకాంత్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని అమ్మవారికి మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మన చారిత్రక సంప్రదాయాలను తెలుసుకోవడంతో పాటు వాటిని ఆచరించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అంతరించిపోతున్న ఎల్లమ్మ ఒగ్గు కథలు, జానపద కళలకు జీవం పోసేలా ఆధ్యాత్మికతను పెంపొందించే ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం ఏంటో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కరుణా కటాక్షాలతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఎల్లమ్మ పట్నాల నిర్వాహకులు మాట్లాడుతూ ఈనెల 10 వ తేదీన అమ్మవారికి గంగా స్నానంతో ప్రారంభమై, 11, 12 తేదీల్లో జోగు తిరగడం, ఆదివారం పోచమ్మ బోనాలు, సోమవారం జోగు తిరగడం, పుట్టదని లంద ఎల్లమ్మ బోనాలు గుడికి చేరడం జరుగుతుందన్నారు. 15 వ తేదీన దుబ్బగూడ లో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ పెద్ద పట్నాం శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ మునిరాజు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద ఎత్తున హాజరు కావాలని కోరారు. కార్యక్రమంలో నాగరాజ్ గౌడ్, దేవేందర్ గౌడ్, సాయి చైతన్య గౌడ్, నరేష్ గౌడ్, రమేష్ గౌడ్ ఆదిలాబాద్ గౌడ కులస్థులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం: ఎమ్మెల్యే



డిచ్ పల్లి : అమృత్ తెలంగాణ: ఇందల్ వాయి మండలంలోని నల్లవెల్లి గ్రామనికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త దామ నడిపి గంగారం గత కొన్ని నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న సందర్భంలో శనివారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి పరామర్శించారు. ఆయన కుటుంబానికి అన్ని వేళలా అండగా ఉంటామన్నారు. అదే గ్రామానికి చెందిన మాజీ సింగిల్ విండో ఛైర్మన్ నోముల మోహన్ రెడ్డి అకాల మరణం చెందడంతో వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నల్లవెల్లి గ్రామానికి చెందిన బొల్లారం గంగారం అనారోగ్యంతో బాధపడుతున్న కారణంగా నిజామా బాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు ఉంటానని ఆయన అన్నారు. ఆయన వెంట డిసిసి ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, రూరల్ నియోజకవర్గం యూత్ నాయకులు నరేష్, రూరల్ నియోజవర్గం యూత్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్, ఇందల్ వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, నల్లవెల్లి సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, నల్లవెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆడే గజేందర్ గ మర్యాద పూర్వకంగా కలిసిన గుడిహత్నూర్ మండలంలోని వైజాపూర్ గ్రామస్తులు

### వైజాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా - ఆడే గజేందర్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ పట్టణ కేంద్రంలోని ఆడే గజేందర్ క్యాంప్ కార్యాలయంలో గుడిహత్నూర్ మండలంలోని వైజాపూర్ గ్రామస్తులు బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ మర్యాద పూర్వకంగా కలిసి వైజాపూర్ గ్రామంలో ఉన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు సానుకూలంగా స్పందించిన ఆడే గజేందర్ అన్ని సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారుబి

## చండీయాగానికి రండి ఎమ్మెల్యేను ఆహ్వానించిన వేద పండితులు



అమృత్ తెలంగాణ లోక కళ్యాణార్థం కోసం ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఆధ్వర్యంలో ఈనెల 14, 15,16, చేపట్టే పంచకుండాత్మక చండి కుబేర పశుపాతయాగానికి రావాలని వేద పండితులు ఎమ్మెల్యే పవర్ రామరావ్ పటేల్ ను ఆహ్వానించారు. యాగం మూడు రోజులపాటు జరుగుతుందన్నారు. ఆహ్వానించిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మంతయ్య,

రాష్ట్ర ఉపాధ్యక్షులు గిరీష్ మహారాజ్, ముధోల్ భైంసా మండలాల అధ్యక్షులు గంగాధర్, దత్తాత్రి, పూజారులు అజయ్ పాఠక్, ఋషికేష్ ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కును పంపిణీ చేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జీ విఠల్ రెడ్డి

నిర్మల్ జిల్లా దేగం జూలై12 అమృత్ తెలంగాణ దేగం నివాసంలో భైంసా మండలంలోని పాంగ్రి గ్రామానికి చెందిన బాగ్డే సత్యశీల అనే లబ్ధిదారులకి సుమారు 41 వేల రూపాయల సీఎం సహాయ నిధిని అందించడం జరిగింది. చెక్కు మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి మరియు మన నిర్మల్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, కు ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విఠల్ రెడ్డి కి నిర్మల్ జిల్లా బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు సూర్యకాంత్ రెడ్డి, బామిని రాజన్న,ఉత్తమ్ బాలేరావు, మాజీ ఆత్మ ఛైర్మన్ పోత రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆకాష్ , సాహెబ్ రావు, కరెండే సాయిప్రసాద్,



సీఎం సాయనిధి చెక్కును అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

దేవుజీ, శ్యామ్ దాస్, నాగేష్,నాగేంధర్, విఠల్ మరియు తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ బిల్లు పై సంబరాలు...



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పూలమాల వేస్తున్న దృశ్యం



అమృత్ తెలంగాణ కోరుట్ల జులై: 12 కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద 42 శాతం బీసీ రిజర్వేషన్ బిల్లు కేబినెట్ ఆమోదం తెలిపినందుకు కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేసి ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం సోనియా గాంధీ రాహుల్ గాంధీ మల్లికార్జున కార్గే రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క మహేష్ కుమార్ గౌడ్ పొన్నం ప్రభాకర్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని గత ఎన్నికల్లో కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు 42శాతం రిజర్వేషన్లు క్యాబినెట్ ఆమోదం పొందడం శుభసూచకమన్నారు రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీ కృషివల్లే ఇది సాధ్యపడిందని ఇందుకు సహకరించిన డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఎస్సీ ఎస్టీ మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ నాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే ప్రజా ప్రభుత్వమని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ నూతన రేషన్ కార్డుల మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు 9 రోజుల వ్యవధిలోనే తొమ్మిది కోట్ల రైతుబంధు వేయడం జరిగిందన్నారు అలాగే దేశంలో ఎక్కడా లేనివిధంగా 21 వేల కోట్ల రైతు రుణమాఫీ కూడా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిందన్నారు గత కాంగ్రెస్ ప్రభుత్వంలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్లే తప్ప గడచిన పది సంవత్సరాల్లో ఇంత పెద్ద మొత్తంలో ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత మళ్లీ కోరుట్ల నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రొసిడింగ్ పత్రాలు అందజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగారావు తో పాటు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆందోల్ మైసమ్మలో ప్రారంభమైన బోనాలు



చౌటుప్పల్.అమృత్ తెలంగాణ: శ్రీ ఆందోల్ మైసమ్మ దేవస్థానం మల్కాపురం బోనాల ఉత్సవం శనివారం మొదటి రోజు అఖండ దీపారాధన, పుట్ట మన్ను తెచ్చు కార్యక్రమం కార్యనిర్వహణాధికారి ఎస్. మోహన్ బాబు ఛైర్మన్ చిలుకూరి మల్లారెడ్డి చేతుల మీదుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు బుర్ర స్వామి, అత్తాపురం అంజిరెడ్డి,చిట్టంపల్లి జంగయ్య , కంచర్ల ప్రవీణ్ రెడ్డి,సోమ రాఘవేందర్ రెడ్డి, ఎలవర్తి రవీందర్, గుండ్ల అశోక్, ఎల్లంకి రమేష్ చారి, సంగం యాదమ్మ మల్లేష్, ఫకీరు గణేష్ రెడ్డి,చేపూరి మహేష్, ఈడుదుల లింగస్వామి, పబ్బు కిరణ్ గౌడ్ ఆలయ అర్చకుడు శివప్రసాద్ శర్మ సిబ్బంది ఏ. సత్తిరెడ్డి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులు

తుర్కపల్లి: అమృత్ తెలంగాణ: తుర్కపల్లి మండలం గంధ మల్ల గ్రామంలో శనివారం గంధ మల్ల రిజర్వాయర్ సర్వే పనులను నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దేశనాయక్ ,ఆర్ ఐ జహంగీర్, డీజీ శైలేందర్, ఏ ఈ ఈ బికు ,సాయిరాం, చైతన్య, దివ్య, సర్వే శ్రీనివాస్, ఎస్ఐ తక్యుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# చట్టం ద్వారా సమాచారం సేకరించి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

**ఆర్టిఐ ద్వారా అక్రమ దందాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు.**
**ఆర్టిఐ సమాచారంతో బ్లాక్మెయిలింగ్ దందాల పై ప్రత్యేక దృష్టి**
**ప్రభుత్వం ఇచ్చిన వెసులుబాటు ను దుర్వినియోగ పరిస్తే కేసులు నమోదు**
**సమాచారంతో బ్లాక్మెయిలింగ్ దందా**
**బ్లాక్మెయిలింగ్ దందాల నిర్మూలనకు ప్రత్యేక బృందం ఏర్పాటు.**
**ఇదివరకే ఆదిలాబాద్ పట్టణంలో రెండు కేసులు నమోదు.**
**ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి.**


అదిలాబాద్ డిఎస్పి జీవన్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి : సమాచార హక్కు చట్టం ప్రతిష్టాత్మకంగా ప్రజలు ప్రతి ఒక్కరికి సమాచారం అందించడానికి రూపొందించబడిన చట్టం దీనిని అడ్డుగా పెట్టుకొని కొందరు దందాలకు పాల్పడుతున్నారని జిల్లా పోలీస్ యంత్రాంగం వారిపై కఠిన చర్యలతో అడ్డుకునే దిశగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని ఆదిలాబాద్ డిఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలియజేశారు. సమాచార హక్కు చట్టం ద్వారా బ్లాక్ మెయిలింగ్ కు పాల్పడ్డ ఇదివరకే ఆదిలాబాద్ పట్టణంలో రెండు కేసులు నమోదైనట్టు అందులో శనివారం నమోదైన కేసులో సోమరవి మరియు డివిఆర్ ఆంజనేయులు లపై కేసు నమోదు అయిన విషయం అదే విధంగా ఆదిలాబాద్ టు టౌన్ పట్టణ పోలీస్ స్టేషన్లో ప్రైవేట్ స్కూలు నందు బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడిన షేక్ యూసఫ్, ఎండి ఆర్షద్, షేక్ సమద్ ముగ్గురిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రజలకు, అధికారులకు ఇబ్బందులు కలగకుండా జిల్లా పోలీసు యంత్రాంగం పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బ్లాక్ మెయిల్ దందాల బాధితులకు జిల్లా పోలీసు యంత్రాంగం సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. ఆర్టిఐ సమాచారం అత్యధికంగా సేకరించిన వారిపై ప్రత్యేక బృందం ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని తెలిపారు. దుర్వినియోగం చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై పోలీసులు చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. బ్లాక్మెయిల్ బాధితులు, ఎక్స్టార్షన్ బాధితులు, అనవసరంగా డబ్బులు ఇచ్చినవారు జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని కి సంప్రదించాలని పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇస్తూ, నిందితులపై తగు చర్యలను తీసుకుంటుందని తెలియజేశారు.

# భారీ బ్లాక్ మెయిలింగ్ దందా గుట్టు రట్టు.

**రౌడీ షీటర్ రోహిత్ షిండే, మహారాష్ట్ర యావత్ మాల్ కానిస్టేబుల్ నీడలో వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ పాల్పడుతున్న ముఠా.**
**11 మందిపై కేసు నమోదు, నలుగురి అరెస్ట్, కీలక నిందితులు పరారీ, వారిని పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు.**
**నెల నెల లక్షల్లో వసూలు, వాహన యజమానులను డబ్బు ఇవ్వకుంటే చంపేస్తామని బెదిరిస్తున్న ముఠా.**
**భారీ కుంభకోణం బట్టబయలు చేసిన జిల్లా పోలీసు యంత్రాంగం.**
**మహారాష్ట్ర పోలీసు కానిస్టేబుల్ సందీప్ కీలకంగా వ్యవహరిస్తూ ముఠా నాయకత్వం వహిస్తున్న వ్యక్తి.**
**బాధితులు నిర్భయంగా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని సంప్రదించాలి.**
**వివరాలను వెల్లడించిన ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.**

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి

అరెస్టు చేసిన నిందితుల వివరాలు
1) చేతన్ సింగ్, నేరడిగొండ.
2) జంగిలి అన్వేష్, నేరడిగొండ.
3) మసీద్ ఆనంద్, ఇచ్చోడా.
4) మహమ్మద్ మజార్, ఆదిలాబాద్.

వివరాలలో

తెలంగాణ మహారాష్ట్ర రాష్ట్రాల గుండా కొనసాగే జాతీయ రహదారి 44 గుండా ప్రయాణించే అక్రమంగా తరలించే పశువుల వాహనాల వద్ద బ్లాక్మెయిలింగ్ దందాలకు పాల్పడుతూ లక్షల వసూలు చేస్తున్న భారీ కుంభకోణాన్ని జిల్లా పోలీసులు బట్టబయలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వివరాలను తెలియజేస్తూ, నేరెడిగుండ పట్టణం నందు 11 మందిపై కేసు నమోదు చేసి, నలుగురిని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసే రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. వీరు ప్రధానంగా పశువుల అక్రమ రవాణాను ఆదిలాబాద్ గుండా రాష్ట్రాల మీదుగా తరలించేందుకు ముఠాగా ఏర్పడి వాహనాలను తనిఖీ చేస్తూ వాహన యజమానులు డ్రైవర్ల వద్ద బెదిరింపులకు పాల్పడుతూ డబ్బులు వసూలు చేయడం, లేనియెడల వారిపై దాడులు పోలీసులకు ఫిర్యాదులు చేస్తామంటూ బెదిరింపులకు పాల్పడుతూ ఉన్నారని తెలిపారు. అక్రమ దందాను ముఠా సభ్యులు వ్యాపారంగా నిర్వహిస్తున్న విషయాన్ని తెలియజేశారు. ముఖ్యంగా ఈ ముఠా సభ్యులలో మహారాష్ట్ర యావత్ మాల్ జిల్లా కానిస్టేబుల్ సందీప్ అనే వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణాను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన రోహిత్ షిండే అనే రౌడీషీటర్ జిల్లాలో కీలకంగా వ్యవహరిస్తూ పశువుల అక్రమ రవాణా చేస్తున్న వారిపై బెదిరింపులకు పాల్పడడం మరియు ఇదివరకే కుమ్మక్కైన అక్రమ రవాణా వారిని అడ్డుకోకుండా మామూళ్లను వసూలు చేస్తూ ఉన్న విషయాన్ని తెలియజేశారు. వీరికి సహకరించినటువంటి నలుగురు ముఠా సభ్యులను ఈరోజు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది అని తెలిపారు. ముఠా సభ్యుల వివరాలు నేరేడుగొండ కు సంబంధించిన చేతన్ కుమార్, అన్వేష్, పట్టణంలోని మజార్, ఆనంద్ మొత్తం 11 మంది పై నేరడిగొండ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. చట్ట వ్యతిరేకంగా దందాలకు పాల్పడి బెదిరింపులకు పాల్పడిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. బాధితులు ఎవరైనా జిల్లా పోలీసు యంత్రాంగాన్ని నిర్భయంగా సంప్రదించాలని వారికి తగిన న్యాయం చేస్తానని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడా సీఐ బండారి రాజు, నేరేడిగొండ ఎస్సై ఇమ్రాన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


అఖిల్ మహాజన్ జిల్లా ఎస్పీ అదిలాబాద్

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం - మంత్రులు కొండా సురేఖ, వివేక్ వెంకటస్వామి


: మంత్రులకు స్వాగతం పలుకుతున్న జిల్లా పాలన అధికారి అభిలాష అభినవ్


బాసర ఆలయంలో ప్రత్యేకంగా పూజలు మంత్రులకు వివేక్ వెంకటస్వామి కొండ సురేఖ

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి త్రిశక్తులు వెలసిన పవిత్ర బాసర క్షేత్రాన్ని దేశవ్యాప్తంగా గుర్తింపు పొందేలా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం బాసరలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన మంత్రి, బాసర సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాసర చేరుకున్న మంత్రులకు త్రిబుల్ ఐటీ హెలిప్యాడ్ వద్ద జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిల పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. అనంతరం బాసర శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రులకు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో స్వాగత పలికి అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేసి, ఘనంగా సత్కరించారు. టిటిడి ఆధ్వర్యంలో రూ. 9.30 కోట్ల వ్యయంతో మరమ్మత్తులు, నిర్మించిన 100 గదుల ధార్మిక వసతి గృహాలను మంత్రులు కొండా సురేఖ, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి సంయుక్తంగా ప్రారంభించారు. అలాగే రూ. 3.48 కోట్లతో నిర్మించిన కార్యనిర్వాహణ అధికారి (ఈవో) కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించారు. అనంతరం మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని యాదాద్రి తరహాలో అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టామని, భక్తుల అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు, ఇతర వసతుల కోసం రూ. 40 లక్షలు, అదనంగా రూ. 1 కోటి మంజూరయ్యాయని పేర్కొన్నారు. వ్యాస మహర్షి తపస్సు చేసిన ఈ ప్రాంతాన్ని ఆధ్యాత్మికతతో పాటు పర్యాటక హబ్ గా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహారాష్ట్ర, కర్ణాటక తదితర ప్రాంతాల నుంచి భారీగా భక్తులు బాసరకు వస్తున్న నేపథ్యంలో వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పిస్తామని వివరించారు. ఈ సంవత్సరం సమ్మక్క-సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే రానున్న కృష్ణా, గోదావరి పుష్కరాల కోసం పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు, భద్రతా ఏర్పాట్లకు నిధుల కేటాయింపుతో ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. త్వరలోనే ఆలయానికి రెగ్యులర్ ఈవోను, అవసరమైన సిబ్బందిని నియమించనున్నట్టు వెల్లడించారు. గోదావరి పుష్కర ఘాట్లలో ప్రమాదాలు జరగకుండా అన్ని భద్రతా చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ, బాసర పుణ్యక్షేత్రాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతు భరోసా, సన్నబియ్యం, నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, వంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని వెల్లడించారు. విద్యా రంగంలో పురోగతికి ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 10వేల ప్రభుత్వ ఉపాధ్యాయులని నియమించామని వెల్లడించారు. కార్మికుల సంక్షేమం దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగ భద్రత, మినిమమ్ వేజెస్ అందించేలా చర్యలు చేపడతామని, అందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని మంత్రి తెలిపారు. విద్య, ఉపాధి, వైద్య రంగాలకు అధిక నిధులు మంజూరు చేయడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగా చర్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. బాసర ఆలయాన్ని ఆధునిక సౌకర్యాలతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆలయ అభివృద్ధి ప్రణాళికలపై మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అమ్మవారి దేవాలయాన్ని మరింత వైభవంగా తీర్చిదిద్దడం, శాస్త్రీయ వాస్తు ప్రమాణాలకు అనుగుణంగా ఆలయ నిర్మాణం జరగడం, భక్తుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విశాలమైన క్యూలైన్ కాంప్లెక్స్, మరిన్ని వసతి గృహాలు నిర్మించడం, తాగునీరు, మరుగుదొడ్లు, పార్కింగ్ వంటి మౌలిక సదుపాయాలను విస్తరించడం ప్రణాళికలో భాగంగా ఉన్నాయని చెప్పారు. పర్యావరణాన్ని దృష్టిలో ఉంచుకొని పచ్చదనం పెంపొందింపు, పుష్కరిణి పునరుద్ధరణ, సౌర విద్యుత్ ఆధారిత విద్యుత్ వ్యవస్థ, సాంకేతికత వినియోగంతో సీసీ కెమెరాలు, డిజిటల్ డిస్ప్లేలు, ధార్మిక విద్య ప్రదర్శనలు వంటి ఏర్పాట్లు చేపడతామని తెలిపారు. ప్రజల అభిప్రాయాలు, పండితులు, పురోహితుల సూచనలతో సమన్వయం చేస్తూ ఈ అభివృద్ధిని సమగ్రంగా కొనసాగిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాలలో ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్, ముధోల్ శాసనసభ్యులు పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డిఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాసర ఐఐఐటి ని అభివృద్ధి చేస్తాం - మంత్రి కొండా సురేఖ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొండ సురేఖ

అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రతినిధి బాసర రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీ (ఆర్జీయూకేటీ)ని మరింత అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. శనివారం ఆమె బాసర పర్యటన సందర్భంగా యూనివర్సిటీ అభివృద్ధిపై ఆర్జీయూకేటీలో విలేకరులతో మాట్లాడుతూ ఈ విషయంలో ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందన్నారు. బాసర ఐఐఐటీలో విద్యార్థులకు ఉత్తమ వసతులు, సాంకేతిక పరిజ్ఞానం కలిగిన విద్యా విధానాలు అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. దేశంలోని ప్రముఖ సంస్థల్లో ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు ఈ యూనివర్సిటీ ప్రతిష్ఠను పెంచుతున్నారని తెలిపారు. యూనివర్సిటీలో ఎటువంటి సమస్యలు ఉన్నా వాటిని తక్షణమే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, బోధన, బోధనేతర అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నారని తెలిపారు. త్వరలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో రూ. 3.20 లక్షల వ్యయంతో 'ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్' ప్రారంభం కానుందని పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడుతూ సమస్యలు తెలుసుకొని వాటిని వెంటనే పరిష్కరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ గోడం నాగేశ్, ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్, భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పటేల్, ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్జీయూకేటీ ఉపకులపతి గోవర్ధన్, ఓఎస్డీ మురళీ దర్శన్, ఆర్డీఓ రత్న కళ్యాణి, ఇతర అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల కంటే అన్నదానం మిన్న


అన్నదానం చేస్తున్న భక్తులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం బంగారిగూడ, తిరురుమల నగర్ నందు. అన్న ప్రసాద కార్యక్రమం ప్రారంభించడం జరిగింది ప్రతి శనివారం నిర్వహించడం జరుగుతుంది. ఎల్టి మహేందర్ రెడ్డి మీడియా ద్వారా తెలిపారు ఇందులో ఆలయ అర్చకులు నరేష్ మరియ గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు వెంకటే, శంకర్,రాజు, ప్రమోద్,స్వామి,విశాల్,శ్రీనివాస్,మల్లేష్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# ఊర పండగ సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపు

కంఠేశ్వర్ అమృత్ తెలంగాణ: పట్టణంలో రేపు ఊర పండుగ జరుపుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఊరేగింపు ఖిల్లా చౌరస్తా నుండి ఉదయం 6 గంటలకు బయలుదేరి వివేకానందు స్టాచ్యూ గాజులపేట, గురుద్వారా నుండి లక్ష్మీ మెడికల్, గోల్ హనుమాన్ నుండి వేరు , వేరుగా వినాయక నగర్ దుబ్బా వైపులుగా వెళ్లిపోవును.కావున బోధన్ వైపు నుండి వచ్చే, బోధన్ వైపు వెళ్లే వాహనాలు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు బోధన్ బస్టాండు, నెహ్రూ పార్క్, గాంధీచౌక్ నుండి బస్టాండ్ వైపుగా మధ్యాహ్నం 3 గంటల వరకు నేరుగా వెళ్లాలి. ఈ విషయాన్ని నిజామాబాద్ నగర ప్రజలు గమనిస్తూ తమ యొక్క ప్రయాణాలు జరుపుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

# నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటా



జమ్మికుంట : అమృత్ తెలంగాణ:నియోజకవర్గ అభివృద్ధే తన ధ్యేయమని, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం ఇంటింటికీ మన కౌశిక్ అన్న కార్యక్రమం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడారు. సీఎంఆర్ఎఫ్ ద్వారా లబ్ధిదారులకు కొంత ఆర్థిక ఉపశమనం కలుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ కార్యకర్తలు ఎక్కడైనా కష్టాల్లో ఉంటే, వెంటనే అండగా నిలుస్తామని అన్నారు. జమ్మికుంట మండలం మడిపెల్లి గ్రామానికి చెందిన వొల్లల రవి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ 2లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందజేశారు.ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి తన పూర్తి మద్దతు ఎల్లవేళలా ఉంటుందని తెలిపారు. జమ్మికుంట పట్టణం, జమ్మికుంట మండలంలో మాచనపల్లి, జగ్గయ్యపల్లి, అంకుశాపూర్, కోరపల్లి, బిజ్జిగిరి షరీఫ్, వావిలాల, నగురం, నాగారం, ఇల్లందకుంట మండలంలో రాచపల్లి, టేకుర్తి, మల్లివానిపల్లి, మల్యాల, లక్ష్మాజీపల్లి, కనగర్తి, ఇల్లందకుంట గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. జమ్మికుంట టౌన్ 6,20,000 విలువైన 19 చెక్కులు, జమ్మికుంట రూరల్ 2,77,000 విలువైన 13 చెక్కులు, ఇల్లందకుంట మండలం 2,31,000 విలువైన 13 చెక్కులు పంపిణీ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన తులం బంగారం ఏమైందని ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు.కాళేశ్వరం ప్రాజెక్టును నిలిపివేయడం వల్ల రైతులు సాగునీటి కొరతతో బాధపడుతున్నారని తెలిపారు. రైతు భరోసా అందరికి చేరటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు,పింగిళి పాల్గొన్నారు.

# వానొస్తే బురద.. ఎండొస్తే దుమ్ము..

అశ్వారావుపేట :అమృత్ తెలంగాణ: వానొస్తే బురద, ఎండేస్తే దుమ్ము.. ఏంటీ ఇవి సాదారణమే అనుకుంటున్నారా .! అయితే మీరు పప్పులో కాలు వేసినట్లే. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట పట్టణంలో గత రెండేళ్ళుగా పుర ప్రజలు అనుభవిస్తున్న ఇక్కట్లు. బురద, దుమ్ముతో ఎక్కడ ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణీకులకు భయం భయంగా కాలం వెళ్ళదీస్తుంటే.. సెంట్రల్ లైటింగ్, ఇరు వైపులా రహదారి విస్తరణ పనులు కోసం తీసిన గోతులు ఎక్కడపడితే ఉండటంతో బేరాలు లేక వ్యాపారులు, వీధి వ్యాపారులు బెంబేలు పడుతున్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన : నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట పట్టణాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి 2 జూన్ 2013 నాటి ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పట్టణంలో సెంట్రల్ లైటింగ్ పనులకు లాంచనంగా శంకుస్థాపన చేసారు. ఖమ్మం – దేవరపల్లి 325 బి.బి జాతీయ రహదారిలో అశ్వారావుపేట 119/0 (పేరాయిగూడెం) నుండి 121/0 జంగారెడ్డిగూడెం రోడ్లో కాకతీయ గేట్ వరకు 2 కి.మీ మేర రూ.11.79 కోట్లు, అశ్వారావుపేట – భూర్గంపాడు రోడ్లో 0/0 (పోలీస్ స్టేషన్) నుండి హెచ్.పీ బంక్ వరకు 1/5 అరకిలోమీటరు వరకు రూ.1 కోటి 35 లక్షల వ్యయంతో రోడ్డు విస్తరణ, డ్రైనేజీ నిర్మాణం,సెంట్రల్ – లైటింగ్ ఏర్పాటుకు పేరాయిగూడెం, పోలీస్ స్టేషన్ సమీపంలో శంకుస్థాపనలు చేసారు.

నాడే కాంట్రాక్టర్ పనులు ప్రారంభించారు: డిసెంబర్ లో అసెంబ్లీ ఎన్నికలు, వెనువెంటనే పార్లమెంట్ ఎన్నికలు రావడంతో కొంత కాలం పనులు నిలిచిపోయాయి. కొంత కాలం తర్వాత నుండి విస్తరణ, సెంట్రల్ రైటింగ్, మురుగునీటి కాలువల నిర్మాణ పనులు చేస్తునే ఉన్నారు. ఈ పనులు నత్తనడకను సైతం మరిపించేలా సాగడంతో పాటు అధికారులు ముందుచూపు లేకుండా ఇష్టారీతిన చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా ప్రణాళిక ప్రకారం మురుగునీటి కాలువలు నిర్మించక పోవడం, అవి నిర్మించే సమయంలో మురుగును వేరే దిశగా మల్లించడంతో భద్రాచలం వెళ్లే మార్గంతో పాటు వివేకానంద కూడలి నుంచి భగత్ సింగ్ సెంటర్ వరకు మురుగు నీరు రోడ్ల పైకి చేరుతుంది.

సత్తుపల్లి దారిలో వాహనాల రాకపోకలతో లేచిన దుమ్ము భద్రాచలం వెళ్లే దారిలో మురుగు నీరు చేరి భరించలేని దుర్వాసన వ్యాపిస్తోంది. సకాలంలో పనులు పూర్తి కాకపోవడంతో సత్తుపల్లి, జంగారెడ్డిగూడెం మార్గాలు, పట్టణంలోని ప్రధాన రోడ్డు వాహనాల రాకపోకలతో బారీగా దుమ్ము లేవడంతో పట్టణ ప్రజలు తీవ్ర





అవస్థలు పడుతున్నారు. దుమ్ము లేవకుండా నీటి తడి ఇవ్వాలని పుర వాసులు వేడుకుంటున్నారు. ఈ అంశంపై రోడ్లు, భవనాలు శాఖ డీఈఈ ప్రకాశ్ ను వివరణ కోరగా పనులు యుద్ద ప్రాతిపదికన నిర్వహిస్తున్నాం అన్నారు. త్వరలో మేజర్ పనులు పూర్తి అవుతాయని తెలిపారు.

# రాష్ట్ర కేబినెట్ నిర్ణయం హర్షనీయం..



బెజ్జంకి : అమృత్ తెలంగాణ: కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలు చేసేలా రాష్ట్ర కేబినెట్ నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర కేబినెట్ నిర్ణయంపై శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కీస రత్నాకర్ రెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఏఐసీసీ నాయకుడు ఎంపీ రాహుల్ గాంధీ నిర్ణయం ప్రకారం 42 శాతం బీసీ రిజర్వేషన్ అమలుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందడుగు వేయడం బీసీ సామాజిక వర్గానికి దక్కిన అరుదైన గౌరవమని కాంగ్రెస్ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,ఎ మ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణకు కాంగ్రెస్ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు మిట్టపెల్లి చెన్నారెడ్డి జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి నిర్వహించారు. ఏఎంసీ చైర్మన్ పులి క్రిష్ణ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బ్లాక్ ఉపాధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు కర్రావుల శంకర్, ఏఎంసీ వైస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బీసీ సెల్ మండలాధ్యక్షుడు గూడెల్లి శ్రీనివాస్, నాయకులు అక్కరవేణీ పోచయ్య, బైరి సంతోష్, పోతిరెడ్డి మధు సూధన్ రెడ్డి, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

# ఏఎక్స్ఎల్ కు పలు పాఠశాలలు ఎంపిక..

బెజ్జంకి :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంతో పాటు బేగంపేట,కల్లేపల్లి,గుండారం, రేగులపల్లి, వడ్లూర్ గ్రామాల్లోని మండల పరిషత్ పాఠశాలలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఏఎక్స్ఎల్ కార్యక్రమానికి ఎంపికయ్యాయి. ఎంపికైన పాఠశాలల్లో బీఎస్ఎన్ఎల్ ఉచిత ఇంటర్ నెట్ సౌకర్యం అందుబాటులోకి రానున్నట్టు ఉపాధ్యాయులు శనివారం తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు అసిస్టెడ్ లాంగ్వేజ్ అండ్ మ్యాథ్ లెర్నింగ్ అధారితంగా చదవడానికి సహాయపడుతుందని ఉపాధ్యాయులు వెల్లడించారు. చీలాపూర్ పాఠశాలకు మళ్లీ మొండిచెయ్యి.. మండల పరిధిలోని



చీలాపూర్ ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరి కూలిపోయింది. నూతన పాఠశాల భవనం మంజూరీ చేయడంలో ప్రభుత్వం వివక్ష చూపుతోంది. పాఠశాలను ఏఎక్స్ఎల్ కార్యక్రమంలో ఎంపిక చేయకపోవడం మళ్లీ మొండిచెయ్యి చూపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పాఠశాలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి. –రావుల రాజు, బీఆర్ఎస్ నాయకుడు, చీలాపూర్.

# కోల్ కతా ఐఐఎం లైంగికదాడి వ్యవహారంలో కొత్త ట్విస్ట్

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: కోల్ కతాలోని ప్రఖ్యాత ఐఐఎం బాయ్స్ హాస్టల్ లో ఓ విద్యార్థి తనపై లైంగికదాడి చేశాడంటూ ఓ విద్యార్థిని సంచలన ఆరోపణలు చేయడం తెలిసిందే. తాను మానసిక సమస్యలతో బాధపడుతున్నానని, దాంతో ఆ విద్యార్థి కౌన్సెలింగ్ ఇస్తానని హాస్టల్ కు పిలిచి తనకు మత్తుమందు కలిపిన కూల్ డ్రింక్ ఇచ్చాని ఆ అమ్మాయి తెలిపింది. తాను స్పృహ కోల్పోగా, తనపై లైంగికదాడి జరిగిందని పోలీసులకు ఫిర్యాదు చేసింది. అయితే ఈ వ్యవహారం ఆసక్తికర మలుపు తిరిగింది. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ కలకత్తా విద్యార్థినిపై లైంగికదాడి జరిగిందన్న వార్తలను ఆమె తండ్రి ఖండించారు. తన కుమార్తె ఆటో–రిక్షాలో నుంచి పడిపోయిందని, అపస్మారక స్థితిలోకి వెళ్ళిందని ఆయన తెలిపారు. శుక్రవారం రాత్రి 9:34 గంటలకు తనకు ఫోన్ వచ్చిందని, తన కుమార్తెను పోలీసులు రక్షించి ఎస్ఎస్కేఎం ఆసుపత్రిలోని న్యూరాలజీ విభాగానికి తరలించారని ఆయన పేర్కొన్నారు. తన కుమార్తెపై ఎటువంటి లైంగిక దాడి జరగలేదని, ఆమెను హింసించలేదని లేదా దురుసుగా ప్రవర్తించలేదని తండ్రి పేర్కొన్నారు.




పోలీసు స్టేషన్లో ఫిర్యాదులో భాగంగా తన కుమార్తె ఏదో వ్రాయమని అడిగారని, దాంతో ఆమె ఆ పత్రంలో వివిధ అంశాలను రాసిందని ఆయన వెల్లడించారు.


# ఆరంజ్ అందాల మీనూ ని చూశారా!



తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఆరంజ్ కలర్ ఔట్ ఫిట్లో మీనాక్షి చౌదరి నడుము ఒంపులు చూపిస్తూ నాభి అందాలతో మతి పోగొడుతోంది 'ఇచట వాహనములు నిలుపరాదు' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్లో టాప్ స్టార్ హీరోల సినిమాల్లో నటించే అవకాశాలను ఈ అమ్మడు సొంతం చేసుకుంది. మొదటి సినిమా కమర్షియల్గా నిరాశ పరచినా ఆ తర్వాత ఖిలాడి, హిట్ 2 సినిమాల్లోనూ ఆఫర్లు దక్కించుకోవడం ద్వారా టాలీవుడ్లో స్టార్డం దక్కించుకుంది. గత ఏడాది ఈ అమ్మడికి అత్యంత కీలకమైన సంవత్సరంగా చెప్పుకోవచ్చు. 2024 ఆరంభంలో మహేష్ బాబు, త్రివిక్రమ్ కాంబినేషన్లో వచ్చిన మోస్ట్ అవైటెడ్ మూవీ 'గుంటూరు కారం' సినిమాలో సెకండ్ హీరోయిన్గా నటించిన విషయం తెల్సిందే. గుంటూరు కారం సినిమా బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచిన ఆ తర్వాత వచ్చిన సినిమాలతో మీనాక్షి చౌదరికి మంచి గుర్తింపు లభించింది. ముఖ్యంగా ఏడాది చివర్లో వచ్చిన 'లక్కీ భాస్కర్' సినిమా భారీ విజయాన్ని తెచ్చి పెట్టింది. ఆ తర్వాత వచ్చిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు సైతం మీనాక్షి చౌదరిని ప్రేక్షకులకు మరింత చేరువ చేశాయి. గత ఏడాది చేసిన సినిమాలన్నీ ఒక ఎత్తు అయితే 2025 సంక్రాంతికి వచ్చిన 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా మరో ఎత్తు. వెంకటేష్ తో కలిసి నటించిన మీనాక్షి చౌదరికి కెరీర్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ విజయం దక్కింది. రూ.300 కోట్ల వసూళ్లు సాధించిన సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో మీనాక్షి చౌదరి ఫుల్ బిజీ కాబోతుంది. యువ సామ్రాట్ ఇక మరింత జాగ్రత్తగా! సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో మీనూ పాత్రలో పోలీస్ ఆఫీసర్గా కనిపించి మెప్పించింది. ఆకట్టుకునే అందంతో పాటు మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అంటూ విమర్శకుల ప్రశంసలు దక్కించుకుంది. సోషల్ మీడియాలోనూ ఈ అమ్మడి క్రేజ్ విపరీతంగా పెరిగింది. తాజాగా మీనాక్షి చౌదరి షేర్ చేసిన ఈ ఫోటోలు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి.

# సాహెూ శ్రద్ధ రెబలిజం

ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హోలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. తో దక్షిణాదికి పరిచయమైంది శ్రద్ధా కపూర్. ఈ బ్యూటీ అందచందాలు, డీసెంట్ పెర్ఫామెన్స్ యూత్ ని ఆకర్షించాయి. బాలీవుడ్ లో బిజీ నాయికగా కెరీర్ ని కొనసాగిస్తున్న శ్రద్ధా ఇటీవలే ఎన్టీఆర్ – హృతిక్ కాంబినేషన్ లో వస్తున్న ప్రత్యేక గీతంలో నర్తించేందుకు అంగీకరించిందని కథనాలొచ్చాయి. బన్ని పుష్ప 2 లో ఆఫర్ ని కాదనుకున్నా ఎన్టీఆర్ సినిమాపై ఆసక్తిని కనబరచడంపై ఫ్యాన్స్ లో చర్చ సాగుతోంది. ఇదిలా ఉంటే శ్రద్ధా కపూర్ హోలి ఫోటోషూట్లు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రఖ్యాత మ్యాగజైన్ కవర్ పేజీపై శ్రద్ధా లుక్ ఇప్పుడు యూత్ లో హాట్ టాపిగ్గా మారింది. శ్రద్ధా కపూర్ స్టైలిష్ , స్పైసీ అవతార్ లతో మతులు చెడగొట్టింది. అంతేకాదు శ్రద్ధా మునుపెన్నడూ కనిపించనంత రెబల్ గా కనిపించిందని యూత్ కామెంట్ చేస్తున్నారు. శ్రద్ధా కపూర్ స్టైల్ ఐకాన్గా చార్ట్లో గేమ్ ఛేంజర్ గా ఎదిగింది. ది నాడ్ ఫోటోషూట్ కోసం తెలుపు రంగు ఉన్నితో తయారు చేసిన టాప్ను ధరించిన శ్రద్ధా, ఆస్కార్ డి లా రెంటా అల్మారాల నుండి వన్–సైడ్ స్లీవ్లను ఎంపిక చేసుకుంది. తన లుక్ను బ్లాక్ లెదర్ షార్ట్స్ తో మ్యాచ్ చేసింది. మ్యాచింగ్ బ్లాక్ బూట్లు– చైన్ నెక్లెస్తో లుక్ ని యాక్సెసరైజ్ చేసింది. మినిమల్ మేకప్ శ్రద్ధాలో హోలి కంటెంట్ ని రెట్టింపు చేసింది. ప్రస్తుతం ఈ స్పెషల్ ఫోటోషూట్ అంతర్జాలంలో వైరల్ గా మారుతోంది. శ్రద్ధా కెరీర్ పరంగా పూర్తి బిజీగా ఉంది. ఈ భామ తదుపరి మడాక్ ఫిలింస్ ఫ్రాంఛైజీలో కొనసాగుతుంది. అలాగే క్రిష్ 4లోను నటించే



అవకాశం ఉందని కథనాలొచ్చాయి.

# మైల్ స్టోన్ సినిమాలకు రిస్క్ చేస్తున్న తండ్రీ కొడుకులు


గత కొన్ని సినిమాలుగా వరుస ఫ్లాపులతో సతమతమైన నాగ చైతన్యకు తండేల్ సినిమా ఇచ్చిన రిలీఫ్ అంతా ఇంతా కాదు. చందూ మొండేటి దర్శకత్వంలో నాగ చైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన ఈ సినిమా బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంది. తండేల్ సక్సెస్ ఇచ్చిన జోష్ లో నాగ చైతన్య తన తర్వాతి సినిమాను విరూపాక్ష ఫేమ్ కార్తీక్ దండు దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. చైతన్య కెరీర్ లో 24వ చిత్రంగా తెరకెక్కుతున్న ఈ సినిమా కూడా విరూపాక్ష లానే మిస్టిక్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతుండగా, శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర బ్యానర్ లో బీవీఎస్ఎన్ ప్రసాద్ ఈ సినిమాను భారీ బడ్జెట్ తో రూపొందిస్తున్నారు. ప్రస్తుతం సెట్స్ పై ఉన్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా, మీనాక్షి చౌదరి NC24లో హీరోయిన్ గా నటిస్తున్నారు. అయితే NC24 పూర్తయ్యాక చైతూ చేయబోయే సినిమా విషయంలో నాగ



చైతన్య తన తండ్రిని ఫాలో అవుతున్నట్టు తెలుస్తోంది. అవును నిజమే. కుబేర సినిమాతో బ్లాక్ బస్టర్ ను ఖాతాలో వేసుకున్న నాగార్జున, ఆగస్టులో కూలీ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. కానీ ఈ రెండు సినిమాల్లోనూ నాగార్జున హీరో కాదు, నా సామిరంగ తర్వాత నాగ్ సోలో హీరోగా మరో సినిమాను చేసింది లేదు. నాగ్ సోలో హీరోగా చేయనున్న తర్వాతి సినిమాకు తమిళ డైరెక్టర్ రా. కార్తీక్ దర్శకత్వం వహించనున్నారని ఇప్పటికే వార్తలొచ్చాయి. ఆల్రెడీ డిస్కషన్స్ జరిగాయని, ఆగస్టు లో నాగార్జున బర్త్ డే సందర్భంగా సినిమాను అనౌన్స్ చేస్తారని అంటున్నారు. అయితే ఇప్పుడు నాగ చైతన్య కూడా తన తర్వాతి సినిమా విషయంలో తండ్రి బాటలోనే వెళ్తున్నట్టు తెలుస్తోంది. NC24 పూర్తయ్యాక చైతూ ఓ తమిళ డైరెక్టర్ తో సినిమా చేయడానికి జత కడుతున్నారని తెలుస్తోంది.




# కాక పుట్టించే బ్యూటీ క్రేజీ ఛాన్సులకు దూరంగా!



యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యంగ్ బ్యూటీ ఇవానా గురించి పరిచయం అవసరం లేదు. అమ్మడు 'లవ్ టుడే' సినిమాతో తెలుగు నాట బాగా ఫేమస్ అయింది. యూత్ ఫుల్ లవ్ స్టోరీతో యువతకి బాగా రీచ్ అయింది. 'లవ్ టుడే' తమిళ అనువాద చిత్రమైనా సక్సెస్ ఆమెకు మంచి గుర్తింపును తీసుకొచ్చింది. దీంతో తెలుగులో మంచి కెరీర్ ఉంటుందని అంతా భావించారు. కానీ అమ్మడి కెరీర్ మాత్రం అలా సాగడం లేదు. 'లవ్ టుడే' తర్వాత తెలుగులో ఓ సినిమాకి సైన్ చేసింది. అదే 'సెల్ఫిష్'. దిల్ రాజు తమ్ముడు కుమారుడు అశిష్ రెడ్డి హీరోగా మొదలైన ప్రాజెక్ట్ ఇది. అయితే ఈసినిమా ప్రారంభమై చాలా కాలమవుతుంది. ఇంకా ఈ సినిమా సెట్స్ లోనే ఉంది. దిల్ రాజుసొంత నిర్మాణ సంస్థలోనే పట్టాలెక్కించిన చిత్రమిది. అయితే ఇదే సమయంలో రాజుగారు కొన్ని భారీ బడ్జెట్ చిత్రాలు కూడా పట్టా లెక్కించారు. దీంతో నిర్మాణ పరంగా ఇబ్బందులు తలెత్తడంతో సెల్ఫిష్ ని తాత్కాలికంగా వాయిదా వేసారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com